# పుట్టినరోజు

పి. ఎస్. నారాయణ





**ఉదయం ఆరు గంటలప్పుడు సింహాద్రి గడపలో కాలు పెడుతుండగానే ఓ పెద్ద ఇత్తడి పళ్ళెం దొర్లుకుంటూ వచ్చి అతడి కాళ్ళ దగ్గర పడింది బొక్కబోర్లా సినిమాలలో ఏ దేవతో ప్రత్యక్షమైనప్పుడు వచ్చే శబ్దంతో.**

**సింహాద్రి ఓ అడుగు వెనక్కు వేశాడు తత్తరపడుతూ.**

వెంటనే ఓ గరిట వచ్చి ఆ ఇత్తడి పళ్ళెం మీద పడి 'ధన్' మన్నది. ఒక చేతిలో పెట్టె, మరో చేత్తో బ్యాగు పట్టుకున్న సింహాద్రి లోపల నుంచి పడుతున్న గ్లాసులతో, గరిటలతో కాసేపు తొక్కుడుబిళ్ళ ఆడాడు ఆ వరండాలోనే.

“సీతా మహాలక్ష్మీ! నువ్వేనా లేక దొంగలెవరైనా సామాన్లు బయటకు విసిరేస్తున్నారా?” పెద్దగా అరిచాడు.

తెల్లవార్లూ బస్సులో ముంబాయి నుంచి ప్రయాణం చేసి వచ్చాడేమో అసలే నీరసంగా వున్నాడు. ఆ పైన చేతిలో బరువు కింద పెడదామంటే ఖాళీ లేకుండా వంట ఇంట్లో సామాన్లన్నీ కాళ్ళ చుట్టూ పడుతున్నాయి.

మళ్ళీ పిలిచాడు. “సీమాలక్ష్మీ!” అంటూ ప్రేమగా గోముగా.

సంవత్సరం కాలేదు పెళ్ళయి. ఇంతవరకూ హనీమూన్‌కంటూ ఎక్కడికీ తీసుకు వెళ్ళలేదు. పోనీయ్ ముంబాయి ఆఫీసు పనిమీద వెళుతూ తీసుకువెళ్దామన్నా అక్కడ పొద్దుటి నుంచి, సాయంత్రం దాకా ఆఫీసులో చచ్చేటంత పని. ఈవిడగారిని హోటల్లో కూర్చోబెట్టి తను బయట తిరుగుతుంటే అది హనీమూన్ కాకపోగా ఆవిడగారి గోలతో ఓ పెద్ద రాద్ధాంతమై కూర్చుంటుంది. అసలే అక్కడున్న రీజనల్ మేనేజరు ముసలి ముండాకొడుకే కాదు పరమ ఛండాలుడు కూడా. ఆ ముముంకోగాడు ఆదివారం కూడా ఆఫీసుకు రావాల్సిందే అంటే ఇక తన పని ఇంతే సంగతులు!


అందుకే సీతామహాలక్ష్మిని బ్రతిమలాడి, నచ్చచెప్పి, త్వరగానే వస్తానంటూ వంద ఒట్లేసి ఒక్కడే వెళ్ళాడు. ఈ సీను చూస్తుంటే ఆవిడగారికి ఇంకా ఆ కోపం తగ్గినట్లు లేదు అనుకున్నాడు సింహాద్రి లోపల నుంచి ఎగిరెగిరిపడుతున్న సామాన్లు మీద పడకుండా ఒక కంట కనిపెట్టి అటూ ఇటూ ఎగురుతూ.

అక్కడ ముముంకోగాడు పదిహేను రోజులు పీకాడు తన్ని కూర్చోనీయకుండా, నిల్చోనేయకుండా మొండికేసింది గదా అని దీన్ని తీసుకు వెళ్ళి వుంటే తను ముసలాడికి, కొత్త పెళ్ళానికీ మధ్య పులుసులో కొత్తిమీరలా తయారయి వుండేవాడు. ఇదే నయం ఓ పావుగంట వీరంగం వేసి ఊరుకుంటుంది.

“గుర్తొచ్చానా?” లోపల నుంచే అరిచింది.

“గుర్తుకు రావటమేమిటి.. అసలు నిన్ను మరిచిపోతే గదా!” వసుదేవు దంతటివాడు గాడిద కాళ్ళు పట్టుకున్నాడు. తను స్వంత పెళ్ళాం కాళ్ళు పట్టు కుంటే తప్పేమిటి అన్నట్లుగా జాలిగా, దీనంగా కంఠం మార్చి అన్నాడు.

లోపల నుంచి విష్ణువు వదిలిన వజ్రాయుధంలా ఇనుప గరిట వచ్చి చేతి మీద పడింది, “అహా అలాగా?” అన్న మాటతోపాటు.



“అమ్మా!” పెద్దగా అరిచాడు సింహాద్రి. ఆ దెబ్బకు ఆ చేతిలోనే వున్న పెట్టె వెళ్ళి గేటుకు, మరో చేతిలో వున్న బ్యాగు గేటు పక్కగా వున్న ములగచెట్టుకు తగులుకున్నాయి.

“అవునులేండి. పెళ్ళాం ఎందుకు గుర్తుకు వస్తుంది. ఇక్కడకు ఆరువందల మైళ్ళ దూరంలో వున్న అమ్మ గుర్తుకు వస్తుందిగానీ” అన్నది లోపల నుంచే బయటకు రాకుండా.

“ముంబాయ్ నుంచి నీకు చీర తెచ్చాన్లేవే!”

“అమ్మా అని పిలిచారుగా ఆవిడకే ఇవ్వండి”

“నాయనోయ్!” అన్నాడు కాలి దగ్గర పడ్డ కంచు చెంబు మోకాలికి ఠక్కున తగలటంతో.

“లక్ష కట్నమిచ్చిన మా నాన్ననే మరిచి పోయిం తరువాత మేమో లెక్కా?” అన్నది.

వజ్రాయుధం దెబ్బకు చేయి విరిగిందల్లే వున్నది వాచిపోతోంది అది పూరీలా. కళ్ళు తిరుగుతున్నాయి. లోపల కాలు పెట్టాలంటే ఏ బాంబు మీద పడుతుందోనని భయం.

“రేపు ఎండా కాలంలో కన్యాకుమారి తీసుకు వెళ్తాలేవే!”

“చెమటతోపాటు సముద్రంలో ముంచేటం దుకా?”

ఇక దీన్ని సముదాయించటం కష్టం అన్నట్లుగా కాసేపు నోరు మూసుకుందాం అను కున్నాడు. వెనక్కు వెళితే మెట్లమీదైనా కూర్చో వచ్చు అనుకుంటుండగా తలమీద ‘ఠప్’ మని మోగి నేలమీద దబుక్కున పడిందేదో. భయంతో వెనక్కు తిరిగాడు. దొడ్డివైపు నుంచి భార్య ముందు వైపుకు ఎప్పుడు వచ్చిందా అని ఆశ్చర్యపోతూ.

పేపరువాడు అప్పుడే తుర్రుమంటున్నాడు సైకిల్ మీద. అది వేసింది పెళ్ళాం గాకుండా పేపరు వాడవ్వటంతో సింహాద్రికి కోపం నషాళానికి అంటింది.

అప్పుడు దర్శనమైంది కాళికావతారం ఎత్తిన కొత్త పెళ్ళాం. ఓ చేత్తో నీళ్ళ బక్కెట్టు, మరోచేత్తో చీపురుకట్ట పట్టుకొని. ఆమెను చూస్తూనే భయపడిపోయి, విరిగిపోయిన చేతిని ఊపుకుంటూ దూరంగా పరుగెత్తాడు. కాం పౌండ్ మీదగా ములగచెట్టు ఎక్కి కూర్చుందా మన్నా దాని చుట్టూ గొంగళిపురుగులు దడి కట్టేశాయి.

“లోపలికి తగలడండి. వాకిలి ఊడ్చి చావాలి!” అన్నది విసురుగా.


“బ్రతుకు జీవుడా” అనుకుంటూ పెట్టెనూ, బ్యాగునూ విరగని చేత్తో లోపలకు పట్టుకు వెళ్ళి బెడ్‌రూంలో వాటిని పడేసి అద్దంలో వంకర తిరిగిన చేతిని చూచుకోసాగాడు. ఆ నొప్పికి కళ్ళమ్మట నీళ్ళు గిర్రున తిరిగాయి. అది నిజంగానే విరిగినట్లున్నది.

“ఖర్మ ఖర్మండీ నా పుట్టిన రోజని చిలక్కు చెప్పినట్లు చెప్పాను. నన్ను తీసుకు వెళ్లక పోయినా, కనీసం ఆ రోజుకైనా రావయ్యా మొగుడా అని గుమ్మటంలా తల ఊపుతూనే వున్నాడు వెళ్ళిందాకా. నాకు తెలుసు ఈ మొగ వాళ్ళంతా ఇంతే. ఇంకెవతన్నా తీసుకు వెళ్ళి అక్కడ తైతక్కలాడాడో ఏమిటో ఖర్మ! చావు చావవే చచ్చే చావొచ్చింది ఈ వెధవ ములగ చెట్టుతో. కాస్త కిరసనాయిలు పోసి నిప్పెట్ట వయ్యా దేవుడా అని లక్షసార్లు చెప్పా! విం టేనా. నాకు అసలే వాటిని చూస్తే ఒళ్ళు కంపరమెత్తుతుంది” అంటూ గొంగళిపురుగును చీపురు కట్టతో చితక్కొట్టి రోడ్డు మీదకు తోసే సింది. “ఇదుగో చెబుతున్నా సాయంత్రం లోగా ములగచెట్టును నరికించి అవతల పారేయక పోయారో నేను మా యింటికి వెళ్ళిపోతా. మళ్ళా రమ్మనమన్నా రాను. మీ ఇష్టం” కంఠం పెంచి గయ్ మంది వాకిట్లోనుంచే.

చిన్నప్పుడు సింహాద్రికి వాళ్ళ బామ్మ చెప్పింది. “ఏం విరిగినా తడిగుడ్డ చుడితే వాపు రాదురా” అని. ఆమె ఓ ఆర్ ఎం పి దగ్గర పనిచేసిన కాంపౌండర్‌గారి భార్య.


వెంటనే జేబులో నుంచి రుమాలు తీసి పంపు కింద తడిపి చేతికి చుట్టుకున్నాడు సింహాద్రి. వాకిట్లో ఇంకా సీమటపాకాయలు

## మానసిక ఔషధం



**తరతమ భేదం లేకుండా అందరికీ**
**విజ్ఞానం వినోదం అందించేదీ**
**అజ్ఞానపు తిమిరాల నధిగమించి**
**వెలుగు వెల్లువలోకి నడిపించేదీ**
**మూడో నేత్రంగా సర్వజనులకూ**
**దివ్యజ్ఞానం ప్రసాదించేదీ**
**అందని ఆశల తీరాలకు జేర్చి**
**ఊహల్ని యధార్థాలుగా మలిచేదీ**
**విద్యార్థులను భావి జీవితంలో**
**బంగరు బాటల్లో విహరింపజేసేదీ**
**నేలకు నింగికి నిచ్చెనవేసి**
**మనిషికి అంతరిక్ష పథమును జూపి**
**భావితరాలలో మనిషిని**
**గ్రహాంతర వాసిగా మార్చేదీ**
**పుస్తక పఠనమేకదా శ్రేష్ఠదాయకం**
**మనిషికి విజ్ఞాన వినోదాలనిచ్చే**
**ఏకైక మానసిక ఔషధం**

**- బద్ది నాగేశ్వరరావు**





## అపజయాలకి క్రుంగిపోను

ప్రియుడు వివేక్ ఒబెరాయ్‌తో కలిసి నటించిన చిత్రం 'క్యోం హో గయానా', 'బ్రైడ్ అండ్ ప్రెజుడీస్' ఫ్లాపవడంతో ఐశ్వర్యారాయ్ తెగ బాధపడిపోతున్నట్లు ప్రచారం రేగింది బాలీవుడ్‌లో. ఈ విషయమై ఐసుని అడిగితే "రెండు అపజయాలకే క్రుంగిపోతే నేనీ స్థానానికి వచ్చేదాన్నా చెప్పండి! ఇంకా రెండు పరాజయాలొచ్చినా, ఆ తర్వాతైనా సూపర్ డూపర్ హిట్టు కొట్టేస్తాను. అందులో సందేహమే అక్కర్లేదు" అంటూ క్లాసు పీకింది. అంత చెప్పిన తర్వాత కూడా మనమేం మాట్లాడతాం!

పేలుతూనే వున్నాయి. చెవుల్లో ఇంత దూది పెట్టుకొని విరిగిందనుకున్న చేతిని పైకెత్తి పట్టుకున్నాడు.

సీతామహాలక్ష్మి లోపలకు వచ్చింది.

"మొఖం ఏడ్చారా?"

"బస్టాండులోనే ఏడ్చాను"

"ఇంకేం కాఫీ తగలేస్తాను" వంట ఇంట్లోకి వెళ్ళింది.

ఆమెకు వెన్న రాయాలి అన్నట్లుగా సింహాద్రి వంట ఇంట్లోకి నడిచాడు.

"నేనేం చెప్పాను వెళ్ళేటప్పుడు.. బుధ వారం నాడు నా పుట్టిన రోజనండీ, చిన్నప్పటి నుంచీ నా పుట్టిన రోజు పండగ చేసుకోని రోజులేదు. పెళ్ళయింతరువాత మొదటి పుట్టిన రోజు ఇది. ఘనంగా చేసుకోవాలి. మీరు ఎట్టి పరిస్థితుల లోనూ వచ్చి తీరాలి అని చెప్పానా. ఇవ్వాళ ఏం వారం .. శుక్రవారం ఇవాల్టి వరకూ రాకపోతే నేనేమవ్వాలని.. నా పుట్టిన రోజు ఏమవ్వాలని" అన్నది కాఫీ గిన్నెను వెలుగుతున్న స్టౌమీద ఎత్తి పడేస్తూ.

"ముముంకో వదిలిపెట్టలేదే.. ఈ పదిహేను రోజులూ నన్ను కాల్చుకు తిన్నాడు. చీల్చి చెండాడాడు. బాబోయ్ నొప్పి!" అంటూ చెయ్యి అటూ ఇటూ ఊపాడు సింహాద్రి.

"నాకూ గుండెల్లో నొప్పిగానే వున్నది. మీరు చేతికి ఎక్స్‌రే, నేను గుండెకు ఈసీజీ తీయించుకుందాం పదండి" అంటూ రెండో బర్నర్ మీద తిరగమూత పెట్టేటందుకు గరిట కాలేసింది.

సింహాద్రికి భయం పుట్టి ముందు గదిలోకి వచ్చేశాడు.

"మా అమ్మగాని, నాన్నగానీ నా పుట్టిన రోజంటే ఎంత ఘనంగా చేసేవాళ్ళు .. మీరూ వున్నారు.. మొగుడు ముగుడంటూ మొదటి పుట్టినరోజుకే పంగనామాలు పెట్టేశారు. చేసుకున్న వాళ్ళకు చేసుకున్నంత మహాదేవా అని.. దేవుడు నా మొఖాన ఇలా రాసిపెట్టి వుంటే నేను ఏడ్చి ఏం లాభం. పెళ్ళి చూపులనాడే చెప్పాను మా అమ్మతో. ఆయన వాలకం చూస్తే నా మాట వినేటట్లు లేడే అని.. ఆవిడగారేమో అల్లుడిగారికి గవర్నమెంటు ఉద్యోగం, పాడి గేదెలాంటిది అంటూ నా మాట వినకుండా తెగ నీలిగింది. ఇప్పుడు నా ఖర్మ ఇలా అయింది. నాకు పుట్టిన రోజులు ఇంకెక్కడ చచ్చినయ్!"

❊ ❊ ❊

మరునాడు సింహాద్రి ఆఫీసులో కాలుపెడుతుండగానే పక్క సీటు చిదంబరం కనబడి "అదేమిటిరా ముంబాయి వెళ్ళి చేతికి సిమెంటు పట్టీ కట్టించుకొచ్చావ్.. ఎక్కడైనా సరదా పడి గోడ దూకావేమిటి?" అన్నాడు పళ్ళన్నీ బయటపెట్టి.

"సరదానా నా బొందా.. ఆ మధ్య ఓ పుస్తకంలో చదివాను.. మీ ఆవిడ పుట్టిన రోజున జీవితాంతం గుర్తుంచుకోవాలీ అంటే ఒక్కసారి మరిచిపోండి అని. దాంట్లో తిరకాసేమిటో ఎంత బద్దలు కొట్టుకున్నా ఈ మట్టి బుర్రకు ఎక్కలేదు... సరే నేనెలాగూ ముంబాయి వెళ్ళానుగదా .. దాని సంగతేమిటో నికరంగా తేల్చేసుకుందామని కావాలని మరిచిపోయి పుట్టినరోజు అయిపోయింతరువాత అక్కడ నుండి దిగబడ్డాను. వాడి మాటల్లో ఎంత నిజమున్నదో ఇప్పుడర్థమయిందిరా చిదంబరం. ఆ మహానుభావుడి మాటలు అక్షర సత్యాలు" అన్నాడు సింహాద్రి పట్టీతో బిగుసుకుపోయిన చేతిని అటూ ఇటూ ఊగిస్తూ. ←





చదవండి! చదివించండి!!

# ఆటవిడుపు

పిల్లల సచిత్ర మాస పత్రిక

**మార్చి 2005 సంచిక**

**విజ్ఞాన వినోదాల విపంచిక**